విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు
సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.



# తొవ్వ

స్వేరోం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


## బీసీలకు 42% రిజర్వేషన్ అమలుకు కట్టుబడి ఉన్నాం!

**స్థానిక ఎన్నికలపై కోర్టు నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నాం**

**మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ అంశంపై మాట్లాడొద్దు: మహేశ్‌గౌడ్**

**హైదరాబాద్, జూన్ 20:** స్థానిక సంస్థల ఎన్నికలపై కోర్టు నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి, తాను ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్న పట్టుదలతో ఉన్నామని తెలిపారు. కోర్టు నిర్ణయం వెలువడాల్సి ఉందని, అలాగే పార్టీలో, క్యాబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకునే దాకా ఈ అంశంపై మాట్లాడొద్దని మంత్రులకు సూచించినట్లు చెప్పారు. గాంధీభవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు సాంకేతిక అడ్డంకులు ఉన్నది వాస్తవమని, దీనిపై న్యాయనిపుణులతో చర్చిస్తున్నామని తెలిపారు.


సంపుటి : 1 | సంచిక : 316 | శనివారం 21-06-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


# మాట్లాడుకుందాం

## గోదావరి, కృష్ణా జల వివాదాలపై రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులం కూర్చొని చర్చిద్దాం

**23న మంత్రివర్గ సమావేశం ఉంది.. అందులో బనకచర్లపై సమాలోచన**

**ఆ తర్వాత ఒకడుగు ముందుకేసి చంద్రబాబును చర్చలకు ఆహ్వానిస్తా**

**ఏపీతో విభేదాలు కోరుకోవడం లేదు.. అలాగని రాజీ పడే ప్రసక్తే లేదు**

**మా ప్రాజెక్టులకు అనుమతులొస్తే.. ఏపీ ప్రాజెక్టులపై అభ్యంతరం లేదు**

**బనకచర్లపై ఏపీ నేరుగా కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడంతోనే వివాదం**

**రాజకీయంగా చచ్చిన బీఆర్ఎస్‌కు సంజీవనిగా జలవివాదాలు**

**సాగునీటి విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిందే కేసీఆర్, హరీశ్**

**బనకచర్లకు బీజం 2016లోనే.. అప్పుడే కోర్టుకు ఎందుకు వెళ్లలేదు!?**

**కిషన్‌రెడ్డికి కేటీఆర్ ట్యూషన్ మాస్టర్.. ఆయన చెప్పిందే చేస్తారు**

**గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ అవయవ దానం**

**ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**న్యూఢిల్లీ, జూన్ 20:** "గోదావరి – బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా ఇతర జల వివాదాలపై రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులం కలిసి కూర్చుని మాట్లాడుకుందాం. ఈనెల 23న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఉంది. అందులో చర్చించి, ఆ తర్వాత నేనే ఒకడుగు ముందుకేసి చంద్రబాబును చర్చలకు ఆహ్వానిస్తా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి ఏపీ ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పీఎఫ్ఆర్) ఇవ్వడం వల్లే వివాదం మొదలైందన్నారు. పీఎఫ్ఆర్ ఇచ్చే ముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేది కాదన్నారు. ఏపీతో విభేదాలు కోరుకోవడం లేదని, అలాగని రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. మోదీ ప్రధాని సీట్లో కుర్చోవాలంటే చంద్రబాబు మద్దతు కావాలని, అందుకే, ఏపీ సర్కారు పీఎఫ్ఆర్ ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోందని, బనకచర్లపై అన్ని రకాల చర్యలకు సిద్ధమైందని తెలిపారు. అదే సమయంలో, 18 నెలలుగా తాము ఎన్నిసార్లు కలిసినా స్పందించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇద్దరు సీఎంలు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దాం. ఒకరోజు కాకపోతే నాలుగు రోజులైనా చర్చలకు సిద్ధమే. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రాల మధ్య జల వివాదాలు చర్చల ద్వారానే పరిష్కారం అవుతాయని తెలంగాణ వంద శాతం విశ్వసిస్తుందని, అనవసర రాద్ధాంతాలు తెలంగాణకు ఇష్టం లేదని స్పష్టం చేశారు. వివాదాల పరిష్కారంలో తనకెలాంటి బేషజాలు లేవని, రాష్ట్ర ప్రయోజనాల కోసం దేనికైనా సిద్ధమేనని చెప్పారు. ఇది ఇద్దరు వ్యక్తుల మధ్య సమస్య కాదని, రెండు రాష్ట్రాలకు సంబంధించిన వ్యవహారమని తెలిపారు. పైన, కింద ఉన్న ఏ రాష్ట్రాలతోనూ తాము వివాదాలను కోరుకోవడం లేదని, మహారాష్ట్ర, కర్ణాటకతో జల వివాదాలు తలెత్తితే.. ఏపీ, తెలంగాణ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. జల వివాదాల విషయంలో కర్ణాటకతో ఎటువంటి సత్సంబంధాలు కలిగి ఉన్నామో.. ఏపీతోనూ అలాంటి సత్సంబంధాలనే కోరుకుంటున్నామని చెప్పారు. తెలంగాణతో ఎటువంటి సంప్రదింపులు జరపకుండా ఏపీ సర్కారు నేరుగా కేంద్రం వద్దకు వెళుతుండడంతో అది బీఆర్ఎసకు ఆయుధంగా మారుతోందని రేవంత్ రెడ్డి తెలిపారు. "బీఆర్ఎస్ రాజకీయంగా చచ్చిపోయింది. ఇప్పుడు జల వివాదాలను సంజీవనిగా మార్చుకునే ప్రయత్నం చేస్తోంది.

మిగతా 5లో...

## పాక్ వైమానిక స్థావరాలపై ట్రంప్ కన్ను!

**ఇరాన్ అంశంలో మద్దతివ్వాలని సూచన**

**మీ సైనిక, వైమానిక స్థావరాలను వాడుకుంటాం**

**ప్రతిగా మీకు మా రక్షణ టెక్నాలజీని, ఐదోతరం జెట్‌లను, అత్యాధునిక ఆయుధాలనిస్తాం**

**భారీగా ఆర్థిక సాయం కూడా చేస్తాం**

**పాకిస్థాన్‌కు అమెరికా అధ్యక్షుడి ఆఫర్**

**ఇరాన్‌కు చైనా ఆయుధాలు?**

**ఇజ్రాయెల్‌కు 14 సైనిక రవాణా విమానాల్లో ఆయుధాలు సరఫరా చేసిన అమెరికా, జర్మనీ**

**భారత్‌ను కాల్పుల విరమణ కోరింది మేమే**

**పాక్ ఉప ప్రధాని ఇషాక్‌దార్ ఒప్పుకోలు**



**న్యూఢిల్లీ, జూన్ 20:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకొన్న వేళ పాకిస్థాన్ గగనతలం, వైమానిక స్థావరాలపై ట్రంప్ కన్నేశారు. ఇరాన్ విషయంలో తమకు మద్దతు ఇవ్వాలని అమెరికా అధ్యక్షుడు పాక్ ఆర్మీ చీఫ్ మునీర్‌ను కోరారు. తమకు బేషరతుగా వ్యూహాత్మక, సైనిక సహకారం అందించాలని సూచించారు. ఇరాన్ గురించి తమకంటే పాకిస్థాన్‌కే బాగా తెలుసని ట్రంప్ వ్యాఖ్యానించారు. మునీర్‌కు ట్రంప్ శ్వేతసౌధంలో విందు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ లంచ్ భేటీ షెడ్యూల్ ప్రకారం గంటసేపు జరగాల్సి ఉండగా.. ట్రంప్, మునీర్ రెండు గంటల పాటు చర్చలు జరిపారు. ఆ సమయంలోనే ట్రంప్ ఈ ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది. పాక్‌లోని సైనిక, వైమానిక స్థావరాలను వాడుకుంటామని.. ప్రతిగా అధునాతన ఆయుధాలను అందజేస్తామని ట్రంప్ ఆఫర్ ఇచ్చినట్లు శ్వేతసౌధం వర్గాలు పేర్కొన్నాయి. భారత్–పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో ట్రంప్ ఆఫర్ కలకలం సృష్టిస్తోంది. ఇది భారత్–అమెరికా బంధాలపైనా ప్రభావం చూపే అవకాశం ఉంది. "అమెరికా ఇరాన్‌పై యుద్ధానికి దిగితే, పాకిస్థాన్ మా వైపే ఉంటుందని భావిస్తున్నాం" అని అమెరికా సీనియర్ దౌత్యాధికారి ఒకరు సీఎన్ఎన్‌తో చెప్పారు.

మిగతా 5లో...

### 26న గోల్కొండ కోటలో బోనాలు ప్రారంభం



**నార్సింగ్, జూన్ 20:** రాష్ట్ర ప్రజలు నెలరోజుల పాటు అంగరంగ వైభవంగా జరుపుకొనే బోనాల ఉత్సవాలు ఈనెల 26 నుంచి జరుగుతాయి. ఆ రోజు గోల్కొండ కోటలోని ఎల్లమ్మ(జగదాంబిక) ఆలయంలో ఉత్సవాలు మొదలవుతాయి. జ్యేష్ఠ అమావాస్య తర్వాత వచ్చే గురువారం లేదా ఆదివారం బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈసారి ఆ అమావాస్య ఈనెల 25న వస్తుండటంతో ఆ మర్నాడు గురువారం బోనాల జాతరకు తెరలేవనుంది. గోల్కొండ తర్వాత సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి, లాల్ దర్వాజ మహంకాళి ఆలయంలో పూజలు జరుగుతాయి. ఆషాఢ మాసంలో ఆఖరి రోజు గోల్కొండ కోటలోనే చివరి బోనం పూజ జరుగుతుంది. దీంతో ఉత్సవాలు పూర్తవుతాయి.

### రేవంత్‌రెడ్డి క్వాష్ పిటిషన్‌పై తీర్పు వాయిదా



**హైదరాబాద్, జూన్ 20:** తనపై పెట్టిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును కొట్టివేయాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. గోపన్‌పల్లిలోని భూవివాదంపై రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే ఆయన సోదరుడు కొండల్‌రెడ్డి, మరో వ్యక్తి తనను కులం పేరుతో దూషించారంటూ ఎన్. పెద్దిరాజు కేసు పెట్టారు.

మిగతా 5లో...

## ట్రంప్ ఆహ్వానాన్ని కాదని వచ్చా..

**భోంచేసి మాట్లాడుకుందామన్నారు**

**అయితే జగన్నాథుడి కోసం**

**వినమ్రంగా తిరస్కరించా: మోదీ**

**అమెరికా అధ్యక్షుడి లంచ్ ఆఫర్‌ను**

**జగన్నాథుడి కోసం వినమ్రంగా తిరస్కరించా**

**భువనేశ్వర్‌లో ప్రధాని మోదీ వెల్లడి**

**రూ.18,600 కోట్ల ప్రాజెక్టుల ప్రారంభం**



**భువనేశ్వర్, జూన్ 20:** జగన్నాథ మహాప్రభుని భూమికి రావాలనే ఉద్దేశంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానాన్ని కూడా తిరస్కరించానని ప్రధాని మోదీ వెల్లడించారు. 'రెండ్రోజుల క్రితం జి–7 సదస్సు కోసం కెనడాలో ఉన్నాను. అధ్యక్షుడు ట్రంప్ నాకు ఫోన్ చేశారు. 35 నిమిషాలు మాట్లాడుకున్నాం. ఎలాగూ కెనడా దాకా వచ్చారు కదా.. వాషింగ్టన్ మీదుగా వెళ్లండని అడిగారు. కలిసి భోజనం చేద్దాం.. మాట్లాడుకుందామని ఆహ్వానించారు. బాగా ఒత్తిడి తెచ్చారు కూడా. ఆహ్వానించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశాను. అయితే జగన్నాథుని నేలకు వెళ్లడం నాకు చాలా ముఖ్యమంటూ వినమ్రంగా తిరస్కరించాను. మహాప్రభు పట్ల మీ భక్తిప్రపత్తులే నన్ను ఇక్కడకు తీసుకొచ్చాయి' అని ప్రజలనుద్దేశించి అన్నారు. ఒడిసాలో మొదటిసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా శుక్రవారం భువనేశ్వర్‌లో జరిగిన వార్షికోత్సవ సభలో ఆయన ప్రసంగించారు.

మిగతా 5లో...

# బండి ఫోన్లూ ట్యాప్

**ఆయన వాంగ్మూలం కోరిన సిట్**

**షెడ్యూల్ చూసి చెబుతానన్న సంజయ్**

**రాజకీయంగా ఎదుర్కోలేక ట్యాపింగ్‌తో కేసీఆర్ కుట్రలకు పాల్పడ్డారని ఆరోపణ**

**బాధితులను ఎదురుగాపెట్టి ప్రభాకర్‌రావును ప్రశ్నిస్తున్న సిట్**

**అప్పటి డీజీపీలు చెప్పినట్టే చేశానంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్**

**పలువురి వాంగ్మూలాలు నమోదు**



**హైదరాబాద్/కరీంనగర్, జూన్ 20:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఫోన్లు కూడా ట్యాప్ అయినట్టు సిట్ గుర్తించింది. దీనితో ఆయన వాంగ్మూలం తీసుకునేందుకు సిట్ అధికారులు సిద్ధమయ్యారు. దీనిపై శుక్రవారం రాత్రి బండి సంజయ్‌కు ఫోన్ చేశారు. ఒకటి రెండు రోజుల్లో నోటీసులు ఇస్తామని, వాటికి సమాధానం ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన బండి సంజయ్.. నోటీసులు అందిన తర్వాత తన షెడ్యూల్ చూసుకుని సమయం చెబుతానని తెలిపారు. ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలోని ఎస్ఐబీ బృందం తమ తప్పులు బయటపడకుండా పక్కా వ్యూహాత్మకంగా వ్యవహరించిందని.. అవసరం తీరగానే ట్యాపింగ్ సాక్ష్యాలను నాశనం చేసుకుంటూ వచ్చిందని సిట్ అధికారులు విచారణలో గుర్తించారు. ట్యాపింగ్ డేటాను ధ్వంసం చేయడంలో ప్రణీత్‌రావు కీలకపాత్ర వహించినట్టు తేల్చారు. ఈ క్రమంలో మావోయిస్టులకు సంబంధించిన డేటా కూడా పోయిందని సిట్ అధికారులు భావిస్తున్నారు. సుమారు 42 హార్డ్ డిస్క్‌ల్లోని డేటాను ధ్వంసం చేయడంలో ప్రణీత్‌రావు సఫలమైనా.. పాత కంప్యూటర్లు, మిగిలిన హార్డ్‌డిస్కల ముక్కల నుంచి 2023 నవంబర్ నెలలో చేసిన ఫోన్ ట్యాపింగ్ వివరాలను అధికారులు రిట్రీవ్ చేసినట్టు తెలిసింది. ఈ క్రమంలో సుమారు 650 ఫోన్ నంబర్లకు సంబంధించి 15 రోజుల డేటా లభించిందని.. దాని ఆధారంగా ఆ ఫోన్ నంబర్లను వినియోగిస్తున్న వారిని సిట్ అధికారులు పిలిచి, సాక్షులుగా వాంగ్మూలాలను నమోదు చేస్తున్నారు. సిట్‌కు దొరికిన డేటాలో సీఎం రేవంత్‌రెడ్డి సన్నిహితులు, కుటుంబ సభ్యులతోపాటు పొంగులేటి సహా కొందరు రాష్ట్ర మంత్రుల ఫోన్ నంబర్లు కూడా ఉన్నట్టు సమాచారం. అయితే దుబ్బాక, మునుగోడు ఉప ఎన్నికల సమయంలో తమ ఫోన్లను ట్యాప్ చేశారంటూ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఆరోపించిన క్రమంలో.. అప్పటి ట్యాపింగ్ డేటా విచారణాధికారులకు అందుబాటులోకి రాలేదని, ధ్వంసమై ఉంటుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ప్రభాకర్‌రావు బృందం తాము ట్యాప్ చేస్తున్న ప్రముఖులకు కోడ్ నేమ్స్ పెట్టిందని, ఆ కోడ్‌తోనే ట్యాపింగ్ డేటాను నిల్వ చేసేదని గుర్తించినట్టు తెలిసింది. సిట్ అధికారులు శుక్రవారం కూడా ప్రభాకర్‌రావును సుదీర్ఘంగా ప్రశ్నించారు. ఒకరిద్దరు సాక్షులను ఆయన ఎదురుగా కూర్చోపెట్టి 'వారి ఫోన్లు మావోయిస్టులవి ఎందుకు అవుతాయి? ఎందుకు ట్యాపింగ్ చేయించారు?' అని సిట్ అధికారులు ప్రశ్నించినట్టు సమాచారం. ఎంత అడిగినా తనకేమీ గుర్తులేదని, కింది సిబ్బంది పంపిన ఫోన్ నంబర్లను ట్యాపింగ్ అనుమతి కోసం రివ్యూ కమిటీకి పంపానని ప్రభాకర్‌రావు చెప్పినట్టు తెలిసింది. కొందరు ప్రముఖ రాజకీయ నాయకులను ప్రస్తావిస్తూ వారి ఫోన్లను ఎందుకు ట్యాప్ చేశారని అధికారులు ప్రశ్నించగా... నాటి డీజీపీలు మహేందర్‌రెడ్డి, అంజనీకుమార్, ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్‌కుమార్‌లకు అంతా తెలుసని, తాను కేవలం తన డ్యూటీ మాత్రమే చేశానని పేర్కొన్నట్టు సమాచారం. అక్రమ ట్యాపింగ్ మీ డ్యూటీ కాదు కదా అని అధికారులు ప్రశ్నిస్తే.. మౌనం వహిస్తున్నట్టు తెలిసింది. కాగా, ప్రభాకర్‌రావును ప్రకటిత నేరస్తుడిగా పేర్కొనాలంటూ సిట్ దాఖలు చేసిన పిటిషన్‌పై నాంపల్లి కోర్టు శుక్రవారం విచారణ జరిపింది. కోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్‌రావు హాజరుకావడంతో.. సిట్ అభ్యర్థనను తిరస్కరించింది.

# ఆగిన సీసీ రోడ్డు పనులు

**ఆగమవుతున్న శివరాంపల్లి ప్రజలు - కాంట్రాక్టార్ పత్తాకు లేడు- అధికారుల జాడలేదు**

**పన్నులు వసూలు చేసే అధికారులు ఇవేందుకు పట్టించుకోరు... అంటున్న ప్రజలు**

**రాజేంద్రనగర్ తొవ్వ ప్రతినిధి జూన్ 20**
నిత్యం ప్రజలు రద్దిగా తిరుగుతూ నిరంతరం ప్రజలకి ఉపయోగపడే పనులైన సిసి రోడ్లు సకాలంలో పూర్తి చేయక ప్రజలకు ఇక్కట్లను గురించే స్తున్నారు. అధికారులుచూసి చూడనట్టు వదిలేస్తు కేవలం ప్రజలు ఉన్నది పనులు కట్టడం కోసమే అనే విధంగా వ్యవహరిస్తున్న తీరు ఆగ్రహం తెప్పిస్తుంది వివరాల్లోకి వెళ్తేశివారంపల్లి గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న సీసీ రోడ్ పనులను కాంట్రాక్టర్ సడన్‌గా నిలిపివేయడంతో వాహనదారులు స్థానికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.కాంట్రాక్టర్లు గత రెండు



సంవత్సరాలుగా శివరాంపల్లి కి వెళ్లే రహదారిలో సీసీ రోడ్డు పనులను వేస్తూ నిలుపుతున్నారు, గత నాలుగు రోజులుగా అర్ధాంతరంగా రోడ్డు పనులను నిలుపుదల చేశారు. రోడ్ అర్థాంత రంగా నిలిపివేయబడ టంతో నిత్యం ప్రయాణికులు, ప్రజలు అసౌకర్యానికి గురవ తున్నారు. బస్సులు రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎందుకుంటున్నార .రెండు సంవత్సరాలు అయినా కూడా పనులు ఇప్పటికీ పూర్తి చెయ్యలేకపోయారని జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యమే కారణమన్నారు.సిసి రోడ్డుకు టెండర్ లేకుండా ఇష్టానుసారంగా రెండు సంవత్స రాల నుంచి పలు కాంట్రాక్టర్లు కొద్దికొద్దిగా వేస్తూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. పలు మార్లు జిహెచ్ఎంసి కార్యాలయంలో ఫిర్యాదులు ఇచ్చిన లాభం లేకుండా పోయింది దన్నారు.వర్షాకాలం మొదలవుతున్న రోడ్డుపనులు నిలిపివేయడంతో పరిస్థితి మరింత దుర్భరంగా మారుతుందన్నారు. రోడ్డపై వెళ్ళే వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులవెంటనే స్పందించి రోడ్డుపనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలు

**బిబిఇండ్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, - బిబిఇండ్లు వచ్చిన ప్రతి ఒక్కరు తొందరగా నిర్మించుకోవాలి,**

**తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ మెంబర్ మాలోత్ నెహ్రూ నాయక్.**



**తొవ్వ కురవి, జూన్ 20,**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మండలంలో శరవేగంగా భూమి పూజలు చేసుకుంటూ నిర్మాణాలు మొదలుపెట్టారని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ మెంబర్ మాలోత్ నెహ్రూ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలో పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజలకు మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం డోర్నకల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్ తో కలిసి ఆయన పాల్గొని భూమి పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులు త్వరగా ఇల్లు కట్టుకోవాలని అన్నారు. మండలంలో పలు గ్రామాలలో ఇండ్లకు భూమి పూజలతో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొన్నదని అన్నారు. బిరేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈరోజు వరకు ఐదు ఎకరాలు ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేసినట్లు ఆయన తెలిపారు. ఇండ్ల నిర్మాణ బాధ్యులు రైతులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక రవాణా కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించటం శుభపరిణామం అని అన్నారు. బిబిశాసనసభ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ జాటో రామచంద్రనాయక్ నియోజక అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు ఇంకా ఎక్కువ మొత్తంలో తీసుకొచ్చేందుకు డిప్యూటీ స్పీకర్ కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్. బీల్యా నాయక్. మంజ్యా నాయక్. రంజిత్. మాలోత్ రమేష్ నాయక్. బాబూలాల్. లింగ్యా. రాజ్ కుమార్. రాంజీ, రాకేష్, వీరన్న. పంచాయతీ కార్యదర్శి సతీష్. తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల వికసిత్ భారత్ మండల సంకల్ప సభ

**డాక్టర్ గోగుల రానా ప్రతాప్ రెడ్డి**

**తొవ్వ, ప్రతినిధి, నల్లబెల్లి, జూన్, 20:**
భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడి దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సేవా సుపరి పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మకమైన నిర్ణయాలను మరియు ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసేలా ఈరోజు నల్లబెల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన రచ్చబండ కార్యక్రమాని కిముఖ్య అతిథి గా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి, నర్సంపేట నియోజకవర్గ నాయకులు డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డిమాట్లడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు అధికారం చేపట్టి 11 సంవత్సరాలు వికసిత్



భారత్ అమృతకాలం సేవా పరిపాలన, సుపరిపాలన సంద ర్భంగా దేశ ప్రధాని తీసుకున్నటు వంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలను మరియు పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా రచ్చబండ కార్యక్ర మాలు చేపట్టి ప్రజలకు విస్తృత ప్రచారం చేస్తూ, అదేవిధంగా రాబోయే స్థానిక ఎలక్షన్లకు సిద్ధంగా ఉండాలి ప్రతి బూత్ అధ్యక్షులు ఒక సైనికుడి గా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి. కేంద్రంలో మోడీ గారి ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మోడీ ప్రభుత్వం డిజిటల్ ట్రాన్సాక్షన్ లో 100 శాతం అధిగమించి. భారత ప్రభుత్వం 40శాతం సంకల్పం సాధించిందని చెప్పారు. మోడీ ప్రభుత్వం 80 శాతం ప్రజలకు ప్రతి వ్యక్తికి 5 కేజీల బియ్యం చొప్పున ఆహార భద్రత కార్డు కలిగిన ప్రజలందరికీ ఉచితంగా అందిస్తుం దన్నారు. 370 ఆర్టికల్ భారతదేశంలో అంతర్భాగం అని దీనిని ఎవరు విడదీయరన్నారు. అయోధ్య రామ మందిరం పూర్తి చేయడంలో ప్రధానమంత్రి మోడీ కృషి అమోఘం అన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదాన్ని నలిపివేశారని ఇది మోడీ ప్రభుత్వం ఘనత అన్నారు. 2014 నుండి 2024 వరకు రైతులకు బిజెపి ప్రభుత్వం చేపట్టి న ఎంఎస్పి ద్వారా రైతులు రెట్టింపు ఆదాయం పొందారని పేర్కొన్నారు. పిఎం కిసాన్ ద్వారా దేశంలో 12 కోట్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీను ,జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గౌడ్ , మహబూబాబాద్ పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు ,వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి ,మండల కమిటీ సభ్యులు, బూత్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి ఏజెన్సీ ప్రజల ఆర్టిసి బస్ కల నెరవేరుస్తారా

**-మండలంలో ఏజెన్సీ గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించలని మంత్రి పొంగులేటి కి విజ్ఞప్తి**

**తొవ్వ,బయ్యారం,జూన్ 20**
బయ్యారం మండలం పూర్తి ఏజెన్సీ ప్రాంతం. ఈ మండల కేంద్రం నుండి మండల పరిధిలో చివరి గ్రామానికి వెళ్లాలంటే సుమారు 30 కిలోమీటర్లు వెళ్ళాలి.కానీ మండల కేంద్రం నుండి ఏజెన్సీలో గ్రామాలకు ఎన్నో ఏళ్లుగా బస్సు సర్వీసు లేదు.విద్యార్థులు కాలేజీ కీ మండల కేంద్రానికి వచ్చి చదువుకోవాలన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చదువు కోసం ఆటోల్లో ప్రయాణం చేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతూ చదువు సాగిస్తున్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడ్డప్పుడు వైద్యం కోసం వెళ్లాలన్న సరైన బస్ సర్వీస్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఎన్నో ఏళ్లుగా ఏజెన్సీ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీసే లేదు.ఎంత అత్యవసరమైనా. .సొంత వాహనంలోనో.? లేదా ఆటోలోనో.? ఏజెన్సీ గ్రామాలకు ప్రజలు వెళ్లాల్సిందే.గత సంవత్సరం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ఏజెన్సీ గ్రామలలో పర్యటనలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు చేసిన సందర్భంగా మహిళలు, విద్యార్థులు, వృద్ధులు తమ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీస్ కావాలని ఎమ్మెల్యే కీ వినతి పత్రం ఇచ్చారు.కానీ సంవత్సరం గడిచిన బస్ సౌకర్యం గురించి ఊసే లేదు. ప్రజలు రవాణా కష్టాలు మారలేదు.విద్యార్థులు స్కూళ్ళు, కాలేజీలకు వెళ్లాలన్నా.. గ్రామస్తులు ఏదైనా పని కోసం జిల్లా కేంద్రం మహబూబాబాద్ వెళ్లాలన్నా బస్సు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు .మారుమూల ఏజెన్సీ ప్రాంతం కావడంతో గ్రామాలకు ఇప్పటివరకు అసలు ఆర్టీసీ బస్సు ఊరికి వచ్చిందే లేదు.నేడు మండలంలో మంత్రి




పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా నైనా ఏజెన్సీ ప్రాంతానికి బస్ సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు

## వార్డు సమస్యలు పట్టించుకున్న కౌన్సిలర్ దేవోజ్, తిరుమల సదానందం



**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూన్,20:**
1వ వార్డు మరియు 2వ వార్డు పరిధిలోని సిసి రోడ్డులకు మరియు డ్రైనేజ్ కాలువలో ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి,విషపు పురుగులు మరియు మురికి నీరు దుర్వాసనతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం , మున్సిపల్ కమిషనర్ మరియు శానిటైజేషన్ ఇన్స్పెక్టర్ గార్ల దృష్టికి తీసుకెళ్లడంతోవారు స్పందించి మున్సిపల్ సిబ్బందిని పంపించారు.మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం దగ్గరుండి సిబ్బంది చేత 1వ వార్డు మరియు 2వ వార్డు, సోషల్ వెల్ఫేర్ స్కూల్ పరిధిలోని మురికి కాలువలు మరియు సిసి రోడ్లకు ఇరువైపు పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, మురికి కాలువల శుభ్రం చేయించడం జరిగింది.

## పేదింటి కల నెరవేర్చడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ నాయకులు**






**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్ , జూన్ 20:**
బుధరావుపేట గ్రామంలో షేక్. ఉజ్మ నజీర్ మరియు జీల్లోజు రమ ఉపేంద్ర చారి గార్ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేద వాడి కళ నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అర్హులైన ప్రతి పేద వాడికి ఇల్లు తప్పకుండా 4 విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతుందని అన్నారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు బుధరావు పేట గ్రామంలోఇళ్ళ నిర్మాణానికి ముగ్గు పోసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్,ఖానాపూర్ మండల్ ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి మధుసుధన్ రావు, ఓబీసీ సెల్ ఖానాపూర్ మండల ప్రధాన కార్యదర్శి సింగు శ్రీనివాస్ బుధరావు పేట గ్రామ పార్టీ అధ్యక్షుడు %ంఎ% లాల్ సాహెబ్, సమన్వయ కమిటీ అధ్యక్షుడు పల్స రమేష్, బుధరావు పేట యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎస్.కె.నజీర్ మరియు సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు ఎన్ ఎస్ యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం

# ట్రాఫిక్ కానిస్టేబుల్ మృతి

**తొవ్వ : 20 జూన్,ఎల్బీనగర్ ప్రతినిధి**
హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద అంబర్ పేట్ వద్ద బండిపై వస్తున్న కానిస్టేబుల్,టిప్పర్‌ను వెనకనుండి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన కానిస్టేబుల్.మృతుడు యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే కానిస్టేబుల్ మాన్ సింగ్‌గా గుర్తించిన పోలీసులు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్న పోలీసులు.



## ఆర్టీసీ బస్సు ఢీకొని గర్భవతి మృతి




**తొవ్వ : 20 జూన్,ఎల్బీనగర్ ప్రతినిధి**
హైదరాబాద్ – అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్కూటీ పై వెళ్తున్న గర్భవతిని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు. అక్కడిక్కడే మృతి చెందిన మహిళ. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. వివరాలు సేకరిస్తున్న పోలీసులు.

# ప్లాంట్స్ గివింగ్ డే సందర్భంగా మొక్కల పంపిణీ



**యాదాద్రి జిల్లా:వలిగొండ: తొవ్వ ప్రతినిధి: జూన్ 20**
యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ అధ్వర్యంలో శుక్రవారం ప్లాంట్స్ గివింగ్ డే సందర్భంగా విద్యార్థులకి ఫలాలు, నీడ ఇచ్చే మొక్కలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా స్థానిక ఎంపిడిఓ డి. జితేందర్ రెడ్డి, మండల విద్యాధికారి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జి.స్వామి రాజ్ సమక్షంలో జిల్లా కో ఆర్డినేటర్ బత్తుల గణేష్ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకి ఎంపిడిఓ, విద్యాధికారి, తదితరులు చేతుల మీదుగా మొక్కల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సూపరిండెంట్ నిరంజన్ అలీ, ఉపాధి హామీ ఏపిఓ పరుషరాములు, ఇంజనీర్ బి.విక్రమ్, పంచాయితీ కార్యదర్శి నాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, లీగల్ సెల్ కానుగంటి శ్రీశైలం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి గుడికి బోరు వితరణ

### బిబితల్లి దయవల్ల పంటలు బాగా పండాయి, - దూదిమట్ల కవిత దేవేందర్,

**తొవ్వ జూన్ కురవి, 20,**
గంగమ్మ తల్లి వల్ల బాగా పంటలు పడడంతో గంగమ్మ ఆలయం వద్ద బోరు వేపిస్తున్నట్లు బోరు దాత దూదిమట్ల కవితా దేవేందర్ అన్నారు. మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో గంగమ్మ ఆలయం వద్ద 50వేల రూపాయలు పైచిలుకు అయ్యే ఖర్చు తోటి బోరు వేపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆ తల్లి దయవల్ల యాసంగి పంటలు బాగా పండాయని తెలంగాణ ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడంతో 50 వేల రూపాయలు బోనస్ రూపంలో వచ్చాయని అన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన రూపాయలతోటి బోరు వేపిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బోనస్ ఇవ్వకపోయి నట్లయితే 50 వేల రూపాయలు లాస్ అయ్యేవాడినని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీపాదపూర్ణాచార్యులు. మాజి ఉప సర్పంచ్ దూదిమట్ల లింగన్న. దూదిమట్ల మహేందర్. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి జక్కుల నాగన్న. గజ్జి అనిల్ యాదవ్. కడారు వీరన్న. జలిక ఐలయ్య. దూదిమట్ల లింగన్న. తోడుసు మలుసూరు. నరసింగం వేణు. కందుల



శ్రావణ్. బుర్ర సన్నీ. చీపితి నవీన్. గజ్జి చంద్రయ్య. దూదిమట్ల కార్తీక్. నర్సింగం వీరభద్రి. తుడుసు లింగయ్య. కొత్త వేణు. బొల్లు సాయి. తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధికి కేరాఫ్‌గా పాలకుర్తి

### నాంచారిమడురు గ్రామంలో ?12 లక్షలతో సీసీ రోడ్డు డ్రెయిన్ - శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యేయశస్విని రెడ్డి



**తొవ్వ ప్రతినిధి ,జూన్ 20:**
అభివృద్ధికి కేరాఫ్ గా పాలకుర్తి నిలుస్తుందని రాష్ట్రంలోనే పాలకుర్తి నియోజకవర్గన్నీ నెంబర్ వన్ గా తీర్చిదిద్దడంలో శాయశక్తులా కృషిచేస్తున్నామని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు శుక్రవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని నాంచారిమడురు గ్రామంలో, సి ఆర్ ఆర్ నిధుల నుండి మంజూరైన ?12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే సీసీ రోడ్డు సీసీ డ్రైన్ పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాంచారిమడురు గ్రామ ప్రజలు చాలా కాలంగా బేసిక్ సదుపాయాల కొరతను ఎదుర్కొంటున్నారని . సీసీ రోడ్డు , డ్రెయిన్ నిర్మాణం గ్రామ ప్రజల దైనందిన జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకువస్తుంది. రాకపోకలు సులభంగా మారడమే కాకుండా, పారిశుధ్యం మెరుగవుతుంది. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ, మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం కట్టుబడి ఉంది. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి న్యాయం జరిగేలా నా శ్రమ కొనసాగుతుంది, తెలిపారు..గ్రామస్తులు అభివృద్ధి పనుల ప్రారంభానికి హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ పనులు త్వరగా పూర్తై ప్రజలకు లాభపడాలని ఆశాభావం వ్యక్తమయ్యింది..

# పేదలను సంక్షేమం కాంగ్రెస్తోనే

### కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్

**తొవ్వ, ప్రతినిధి, చెన్నారావుపేట, జూన్,20:**
చెన్నారావుపేట మండలం పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ద్వారనే సాధ్యమౌతుందని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్ అన్నారు.. అమీనాబాద్ తండా లో ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులకు గృహ నిర్మాణ హక్కు పత్రాలు ఇచ్చిన సందర్భంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు..కాంగ్రెస్ తోనే పేదింటి కళ సాకారమవుతుందని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేద వాడి కళ నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అర్హులైన ప్రతి పేద వాడికి ఇల్లు ఇస్తుందని 4 విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతుందని అన్నారు..ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు హక్కు పత్రాలు ఇచ్చి ముగ్గు పోసి భూమి పూజ చేసే కార్యక్రమంలో అయన మాట్లాడుతూ 10 ఏళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ పేదలను ఆదుకున్న దాఖలు లేవని మాయ మాటలు చెప్పి 10 సంవత్సరాలు పబ్బం గడిపిందని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమని వారు అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలోనే మా లాంటి పేదలకు న్యాయం జరిగిందని గూడు లేని మాకు ఇల్లు కట్టుకునే అవకాశాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా నాయకుడు దొంతి మాధవరెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్



ఆఫీసర్ బాలకృష్ణ ఎంపీడీవో శ్రీ వాణి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ అమీనాబాద్ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు రవి మాజీ సర్పంచ్ జాటోత్ స్వామి దారావత్ రాములు మాజీ వార్డు మెంబర్స్ జాటోత్ రఘు ధరావత్ బీమా ఈర్య తదితరులు పాల్గొన్నారు..

# కోతుల పట్టివేతకు సహకరించిన గరికే సత్యనారాయణకు సన్మానం



**యాదాద్రి జిల్లా: రామన్నపేటబీ తోవ్వ ప్రతినిధి :జూన్ 20**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో కోతులు బెడద తీవ్రంగా ఉంది. ఈ కోతులు ఆహారం కోసం ఇళ్లమీదకి వచ్చి, వీటిని దాడిలో గాయపడిన వారు చాలామంది ఉన్నారు. కోతులు నివాసల్లోకి వచ్చి నిత్యవసర వస్తువులు, ఇతర సామాగ్రిని తీసుకెళ్తున్నాయి .చిన్నారును ,పాదాచారులను గాయపరుస్తూ స్థానికులను ఇబ్బంది పెడుతున్నాయి. కోతుల బెడదల నుంచి విముక్తి చేయడానికి గరికే ఫౌండేషన్ వ్యవస్థాపకులు గరికే సత్యనారాయణ స్పందించి కోతులను పట్టేందుకు ముందుకు వచ్చి కోతులను పట్టేందుకు ఏర్పాటు చేశారు. కోతుల పట్టివేతకు సహకరించిన గరికే సత్యనారాయణను పట్టణ ప్రజలు శుక్రవారం పూలమాల , శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు సురేందర్ రావు, బొడ్డు శంకరయ్య, మేడి శంకరయ్య, నకరికంటి మొగులయ్య ,ఎండి వహీద్ ,కొమ్ము వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దాతల కృషి అభినందనీయం

### డిఇఓ కే సత్యనారాయణ




**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూన్ 20**
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు కృషి చేయడం అభినందనీయమని యాదాద్రి భువనగిరి జిల్లా డీఈఓ కే సత్యనారాయణ అన్నారు .శుక్రవారం రామన్నపేట మండలం బోగారం పాఠశాలలో చదివే విద్యార్థులకు దాతలు హ్యాండ్ రైటింగ్ నోట్ బుక్స్, నోట్ బుక్స్ మరియు ఒకటీ నుండి ఏడు తరగతులలో మొదటి, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బోగారం పాఠశాలలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు హాజరై బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. గ్రామ పెద్దలు పాఠశాల కు అవసరమైన కనీస వసతులు కల్పించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఒకటవ తరగతిలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రతినోపధ్యాయులు ముసుకు వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఎంఈఓ జి జ్యోతి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే శేఖర్ దాతలు కునూరు సాయికుమార్ గౌడ్ కునూరు మల్లేశం గౌడ్, ఊటుకూరి మంజుల, గండ్ల మమత, చింతల వెంకటేష్, ఏఏపీసీ చైర్మన్ అంతటి ధనమ్మ విద్యరాణి, శ్రీలత, కే శేఖర్, కే సదానందం, గ్రామస్తులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద చెరువు భూములకు హద్దులు ఏర్పాటు చేయాలి

### -తహశీల్దారు కార్యాలయం ఎదుట సిపిఐ, సిపిఎం అందోళన




**తొవ్వ,గార్ల జూన్ 20**
గార్ల పెద్ద చెరువులో యుద్ధ ప్రతిపాదికన సర్వేలు చేపట్టి బౌండరీ హద్దులు,ట్రెంచ్ ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టె బోయిన శ్రీనివాస్,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు.గార్ల పెద్ద చెరువులో కబ్జా కు గురౌతున్న చెరువు శిఖం భూములను కాపాడాలని, బౌండరీ హద్దులు ఏర్పాటు చేయాలని సిపిఎం, సిపిఐ పార్టీల అధ్వర్యంలో స్దానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట శుక్రవారం అందోళన నిర్వహించారు.వినతి పత్రాన్ని రెవెన్యూ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి, సిపిఎం నాయకులు వి.పి.వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి,చింత ఎల్లయ్య, భాగం లోకేశ్వరావు, జక్క సత్యం,అలవాల రామకృష్ణ,కుంట రామకృష్ణ,ఎస్.నాగరాజు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఆసుపత్రులలో సేవలకు సంబందించిన వివరాలను పొందుపరచాలి



**తొవ్వ ,మహబూబాబాద్, జూన్.20:**
ఆసుపత్రులలో సేవలకు సంబందించిన వివరాలను పొందుపరచాలని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు .జిల్లా వైద్య శాఖ బృందం ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను, ఆసుపత్రులలో పనిచెయు డాక్టర్ ల వివరాలు కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, పనిచేయు సిబ్బంది యొక్క వివరాలను, వారి యొక్క అర్హత సర్టిఫికెట్ ల ను ఆసుపత్రులలో ప్రదర్శించాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్లయితే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. విదేశాలలో ఎంబిబిఎస్ చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం వారు నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని, అంతేకాకుండా వారి డిగ్రీలు ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడధని ఆయన హెచ్చరించారు. అలాగే ఫైర్‌కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు.

# కొండా దంపతులపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం

**- పార్టీ నేతలపై మురళీ ఆలా మాట్లాడటం ఏంటి ...!**

**- నాయిని ఇంట్లో వరంగల్ ఎమ్మెల్యేల భేటీ వీడియోలతో సహా పీసీసీ చీఫ్ పిర్యాదు**



**తొవ్వ ప్రతినిధి జూన్ 21:**
కొండా దంపతులపై కాంగ్రెస్ ఉమ్మడి వరంగల్ జిల్లా నేతల ఆగ్రహం వ్యక్తం చేశారు . పార్టీ నేతలపై కొండా దంపతుల మాట్లాడే తీరు సరిగ్గాలేదని వారు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు పిర్యాదు చేశారు . శుక్రవారం మంత్రి కొండా సురేఖ భర్త మురళీధర్ రావు సొంత పార్టీ ఎమ్మెల్యేల పై చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్లో పెద్ద దుమారం రేపాయి . ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రి సురేఖ – మురళీధర్ రావుల పై తిరుగుబాటు ప్రకటించినట్లు స్పష్టమవుతోంది. కొండా మురళి వ్యాఖ్యలపై నేతలు గరం అవుతున్నారు. ఈ మేరకు ఇవాళ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి ఇంట్లో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు నాగరాజు, గండ్ర సత్యనారాయణ, రేవూరి ప్రకాశ్రెడ్డి, కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ బస్వరాజు సార య్య, జీడబ్ల్యూఎంసీ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి తదితరులు భేటీ అయ్యారు. కొండా దంపతుల తీరుపై సమావే శంలో పాల్గొన్న లీడర్లు చర్చించారు. మురళీపై అధిష్టానికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు.అ రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించు కుని గురువారం కొండా మురళీ పరకాల, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కడియం శ్రీహరిని లక్ష్యంగా చేసుకుని తీవ్ర పదజ లం విమర్శించిన విషయం తెలిసిందే. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లు ఇజ్జత్ ఉంటే పదవులకు రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాలంటూ కడియం, సారయ్యలను ఉద్దేశించి సవాల్ చేశారు. దీంతో కొండా వ్యాఖ్యలపై సొంతపార్టీ నేతల్లో ఆగ్రహ జ్వాలలు మొదల య్యాయి. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కి జిల్లా ఎమ్మెల్యేలు మురళీ ప్రసంగం వీడియోలతో సహా ఫిర్యాదు చేశారు.

**హద్దు దాటితే..**
చర్యలు తప్పవు: పీసీసీ చీఫ్ కాంగ్రెస్ పార్టీలో హద్దులు దాటి మాట్లాడితే చర్యలు తప్పవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. కొండా మురళి వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. ఈ విషయంలో ఇరువర్గాల గురించి ఫిర్యాదులు అందాయని చెప్పారు. అక్కడ నెలకొన్న పరిస్థితులకు సంబంధించి పూర్తిస్థాయి రిపోర్టును అందజ యాలని అబ్జర్వర్లకు సూచిం చామని చెప్పారు. ఆ రిపోర్టు అందగానే క్రమశిక్షణ చర్యలు తప్పకుండా ఉంటాయన్నారు. ఇవాళ హైదరాబాద్ గాంధీభవన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీలో ఎవరు హద్దులు దాటి మాట్లాడవద్దని సూచించారు. లోకల్ బాడీ ఎన్నికల విషయంలో కూడా మంత్రి పొంగులేటికి సూచన మాత్రమే చేశానని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సీఎం, కేబినెట్, పార్టీ అధిష్టానం మాత్రమే ప్రకటన వస్తుందని, ఈ విషయంలో ఇంకా ఎవరు మాట్లాడ వద్దన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి విషయంలో పార్టీ అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని అన్నారు. డీసీసీ అధ్యక్షుల భర్తీ కూడా త్వరలోనే పూర్తి చేయబోతున్నామని తెలిపారు.

# హౌస్ టు హౌస్ ఫీవర్ సర్వే

**గుమ్మునూరు నందు మొదటి డెంగ్యూ కేసు నమోదు**

**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 22:**
మహబూబాబాద్ గుమ్మునూరు లో మొదటి డెంగ్యూ కేసు నమోదు చేసినట్టు ఎన్ సి వి డి సి డాక్టర్ సుధీర్ రెడ్డి అన్నారు శుక్రవారం మహబూబాబాద్ లోని గుమ్మునూరు నందు మొదటి డెంగు కేసు నమోదు చేశారు గుమ్ముడూరు ప్రాంతంలో హౌస్ టు హౌస్ ఫీవర్ నిర్వహించి అలాగే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు అలాగే పైరిత్రం స్ప్రే 76 ఇండ్లకు చేయించడం జరిగినది 33 మందిని పరీక్షించి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించారు ఇంటి చుట్టూ నీరు నిలవకుండా చూడాలని అవగహన కలిపించారు అలాగే పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలియజేయడం జరిగినది తినేముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అలాగే ఆహార పదార్థాల మీద ఈగలు వాలకుండా చూడాలని డాక్టర్ సుధీర్ రెడ్డి తెలిపారు అదే క్రమంలో తెలంగాణ కవి రచయిత జయరాజ్ ఇల్లు కూడా స్ప్రే చేయించడం జరిగినదిని అలాగే మెడికల్ క్యాంపును ప్రజలు ఉపయోగించుకున్న చూడాలని ఆశలకు



సూచించడం జరిగినదిఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్మయి సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ తోట శ్రీనివాస్ హెల్త్ అసిస్టెంట్ పాక రాజేందర్ ఏఎన్ఎం విజయ కుమారి ఆశాలు మరియు సిబ్బంది తదితరులు ప్రజలు పాల్గొనడం జరిగిందన్నారు

# జల్ సంచ జన్ భగీరథి

**మండల స్పెషల్ ఆఫీసర్ సౌజన్య**

తొవ్వ ,ప్రతినిధి, ఖానాపూర్, జూన్ 20:
ఖా నాపురం మండలంలోని జల్ సంచయ్, జన్ భగీరథి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ సౌజన్య మాట్లాడుతూ జల సౌరక్షణను జాతీయ ప్రాధాన్యతగా మార్చాలని ఉద్దేశంతో ప్రధానమంత్రి సంకల్పానికి జల్ సంచయ్ జన్ భగీరథి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. మరియు కృత్తిమ రీఛార్జ్ నిర్మాణాలు బోర్ లెవెల్ రీఛార్జ్ లో సాఫ్టల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలనే లక్ష్యంతో అన్ని వాటాదారుల నుండి లక్ష చర్య కోసం ప్రతిజ్ఞను కలిగి ఉంటుంది. అది నిల్వ సామర్థ్యం నీ పెంచు తుంది. మరియు భూగర్భ జలం రీఛార్జిని పెంచడానికి ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. దరి అబా అనగా భూమి తండ్రి అని అర్థం. జననం మరియు మరణం తేదీ మరియు ప్రవేశం గురించి ఇప్పటికీ ఏ కాలఅభిప్రాయం లేనప్పటికీ దిశ 1875 నవంబర్ 15 నా ఉలిహాట్ లో జన్మించారు. మరియు 1900 జూన్ 9న రాంచి సెంట్రల్ జైల్లో మరణించాడని ప్రభుత్వం అంగీకరించి బీర్సా ముండ సుగుణ ముండ కుమారుడు ఉన్నారు. ఈ యొక్క కార్యక్రమాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, మండల ప్రత్యేక అధికారి సౌజన్య, తహసిల్దార్ నంగునూరు రమేష్, ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్, మెడికల్ ఆఫీసర్ జ్యోతి, పశు వైద్యాధికారి వింధ్య, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఐ సి డి ఎ అధికారి మరియు బ్యాంక్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి లు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





## రైతు భరోసా పథకంలో భాగంగా జిల్లాలో 1 లక్ష, 93 వేల 851 మంది రైతులకు నిధుల మంజూరు

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల**




**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 21:**
రైతు భరోసా పథకంలో భాగంగా జిల్లాలో 1 లక్ష, 93 వేల 851 మంది రైతులకు నిధుల మంజూరు చేసినట్టు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల తెలిపారు శుక్రవారం కలెక్టరేట్లో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, వ్యవసాయ శాఖ ఏడిఏలు శ్రీనివాసరావు, మురళిలతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు,ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలో రైతులకు రైతు భరోస పథకం క్రింద 2025 వానాకాలం సీజనుకు గాను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు అనగా తేది 20.06.2025 రోజు వరకు అందించిన పెట్టుబడి సహాయం ఎకరానికి 6000/- చొప్పున %=ం%. 202.49 కోట్లు, 1,93, 851 మంది రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. దీనిలో 22108 మంది %=ాఖీ=% రైతులకు 30.24 కోట్లు రూపాయలు పెట్టుబడి సహాయం అందించడం జరిగింది. ప్రభుత్వం అందించిన పెట్టుబడి సహాయం %-% రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, కలుపు మందులు కొనుగోలుకు సక్రమంగా వినియోగించుకోవడానికి అందించడం జరిగిందన్నారు,

## “స్థానిక పోరు” సమీపిస్తున్న వేళ

# గల్లీ లీడర్లకు” గిరాకి”

**శుభకార్యం పేరుతో కార్యకర్తలను ప్రసన్నం చేసుకుంటున్నా ఆశావాహులు.!!**

**ఈనెల 23న స్థానిక పోరుకు నోటిఫికేషన్ వచ్చే ఛాన్స్?**

**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 20**





స్థానిక ఎన్నికల పోరు అంటేనే గ్రామాల్లో గల్లీ లీడర్ల హవా కొనసాగడం ఆనవాయితీగా నడుస్తున్న తీరు తెలిసిందే. వివరాల్లోకి వెళితే ఇంకేముంది ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న గల్లీ లీడర్లకు స్థానిక సంస్థల ఎన్నికలకు ఈనెల 23నే నోటిఫికేషన్ విడుదలవుతుందనే ప్రచారంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోతున్నా సంఘటనలు ప్రస్ఫుట అవుతున్నాయి. ఈ క్రమంలో స్థానిక పోరుకు సిద్ధమవుతున్న నేతలు గల్లీ లీడర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీల నుంచి స్థానిక సంస్థల్లో పోటీ చేసే అభ్యర్థులు గల్లీ లీడర్లను వెంట తీసుకొని చిన్నాచితక శుభకార్యాలు ఏవైనా తీసుకువెళ్తూ వారిని ప్రసన్నం చేసుకుంటున్నారు. ప్రస్తుతం ప్రతి గ్రామంలో పుట్టినరోజు వేడుకలు, చీర కట్టు, పంచ కట్టు, పుట్టు వెంట్రుకలు, చెవులు కుట్టించుడు, వంటి శుభకార్యాలు నిర్వహిస్తున్న ఆశావాహులైన నేతలు కార్యకర్తలను ఆహ్వానిస్తూ వారికి సకల మర్యాదలు చేస్తున్నారు. ఇంత చేస్తున్న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే ఎవరికి సీటు వస్తుందో రాదో తెలియని స్థితిలో నేతలు మండల నేతలతో పాటు ఎమ్మెల్యే ఎంపీలను ప్రసన్నం చేసుకుంటున్నారు. వారిని తరచూ కలుస్తూ వారికి సకల మర్యాదలు చేస్తున్నారు. అంతేకాకుండా టికెట్లు దక్కడం కోసం లక్షల్లో ఖర్చులు చేయడంతో పాటు వారి అవసరాలకు సైతం లక్షలు కట్టబెడుతున్న తీరు మండలంలో కొనసాగుతుంది. అంతేకాకుండా ప్రజల్లో ఆదరాభిమానాలు చురగొనడం కోసం ఎవరు మృతి చెందిన వారి ఇంటికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించడంతోపాటు ఆర్థిక సహాయాలు అందించడంతోపాటు ఎటువంటి గొడవలు జరిగిన వారిని సైతం తమ వైపు మలుచుకోవడం కోసం స్థానిక పోలీస్ స్టేషన్ లో పైరవీలు చేస్తూ తమ వైపు మరల్చుకోవడంలో నిమగ్నమవుతున్నారు. ప్రభుత్వం 23న నోటిఫికేషన్ ఇస్తే ఇక గ్రామాల్లో స్థానిక పోరు జోరు ఉంటుందనడంలో సందేహం లేదు. కాగా గ్రామల్లో ప్రజలు మాత్రం ఎవరిని గద్దె ఎక్కిస్తా రో! ఎవరిని ఇంటికి పంపుతారో ఎన్నికల్లో చూడాల్సిందే?

# మాట్లాడుకుందాం

## గోదావరి, కృష్ణా జల వివాదాలపై రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులం కూర్చొని చర్చిద్దాం

**23న మంత్రివర్గ సమావేశం ఉంది.. అందులో బనకచర్లపై సమాలోచన**
**ఆ తర్వాత ఒకడుగు ముందుకేసి చంద్రబాబును చర్చలకు ఆహ్వానిస్తా**
**ఏపీతో విభేదాలు కోరుకోవడం లేదు.. అలాగని రాజీ పడే ప్రసక్తే లేదు**
**మా ప్రాజెక్టులకు అనుమతులొస్తే.. ఏపీ ప్రాజెక్టులపై అభ్యంతరం లేదు**
**బనకచర్లపై ఏపీ నేరుగా కేంద్రానికి పీఎఫ్ఆర్ ఇవ్వడంతోనే వివాదం**
**రాజకీయంగా చచ్చిన బీఆర్ఎస్‌కు సంజీవనిగా జలవివాదాలు**
**సాగునీటి విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిందే కేసీఆర్, హరీశ్**
**బనకచర్లకు బీజం 2016లోనే.. అప్పుడే కోర్టుకు ఎందుకు వెళ్లలేదు!?**
**కిషన్‌రెడ్డికి కేటీఆర్ ట్యూషన్ మాస్టర్.. ఆయన చెప్పిందే చేస్తారు**
**గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ అవయవ దానం**
**ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**న్యూఢిల్లీ, జూన్ 20:** "గోదావరి – బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా ఇతర జల వివాదాలపై రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులం కలిసి కూర్చుని మాట్లాడుకుందాం. ఈనెల 23న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఉంది. అందులో చర్చించి, ఆ తర్వాత నేనే ఒకడుగు ముందుకేసి చంద్రబాబును చర్చలకు ఆహ్వానిస్తా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి ఏపీ ప్రీ ఫీజిబులిటి రిపోర్ట్ (పీఎఫ్ఆర్) ఇవ్వడం వల్లే వివాదం మొదలైందన్నారు. పీఎఫ్ఆర్ ఇచ్చే ముందే తెలంగాణతో చర్చించి ఉంటే వివాదం ఉండేది కాదన్నారు. ఏపీతో విభేదాలు కోరుకోవడం లేదని, అలాగని రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. మోదీ ప్రధాని సీట్లో కుర్చోవాలంటే చంద్రబాబు మద్దతు కావాలని, అందుకే, ఏపీ సర్కారు పీఎఫ్ఆర్ ఇచ్చిన వెంటనే కేంద్రం స్పందిస్తోందని, బనకచర్లపై అన్ని రకాల చర్యలకు సిద్ధమైందని తెలిపారు. అదే సమయంలో, 18 నెలలుగా తాము ఎన్నిసార్లు కలిసినా స్పందించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇద్దరు సీఎంలు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై చర్చిద్దాం. ఒకరోజు కాకపోతే నాలుగు రోజులైనా చర్చలకు సిద్ధమే. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రాల మధ్య జల వివాదాలు చర్చల ద్వారానే పరిష్కారం అవుతాయని తెలంగాణ వంద శాతం విశ్వసిస్తుందని, అనవసర రాద్ధాంతాలు తెలంగాణకు ఇష్టం లేదని స్పష్టం చేశారు. వివాదాల పరిష్కారంలో తనకెలాంటి బేషజాలు లేవని, రాష్ట్ర ప్రయోజనాల కోసం దేనికైనా సిద్ధమేనని చెప్పారు. ఇది ఇద్దరు వ్యక్తుల మధ్య సమస్య కాదని, రెండు రాష్ట్రాలకు సంబంధించిన వ్యవహారమని తెలిపారు. పైన, కింద ఉన్న ఏ రాష్ట్రాలతోనూ తాము వివాదాలను కోరుకోవడం లేదని, మహారాష్ట్ర, కర్ణాటకతో జల వివాదాలు తలెత్తితే.. ఏపీ, తెలంగాణ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. జల వివాదాల విషయంలో కర్ణాటకతో ఎటువంటి సత్సంబంధాలు కలిగి ఉన్నామో.. ఏపీతోనూ అలాంటి సత్సంబంధాలనే కోరుకుంటున్నామని చెప్పారు. తెలంగాణతో ఎటువంటి సంప్రదింపులు జరపకుండా ఏపీ సర్కారు నేరుగా కేంద్రం వద్దకు వెళుతుండడంతో అది బీఆర్ఎసకు ఆయుధంగా మారుతోందని రేవంత్ రెడ్డి తెలిపారు. "బీఆర్ఎస్ రాజకీయంగా చచ్చిపోయింది. ఇప్పుడు జల వివాదాలను సంజీవనిగా మార్చుకునే ప్రయత్నం చేస్తోంది. తెలుగు రాష్ట్రాలు కలిసి ఉండాలని, ఎటువంటి మనస్పర్థలు రాకూడదనే సదుద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ఏర్పడితే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో అవేమీ నెరవేరలేదు. పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రజలను మభ్యపెట్టింది. పదేళ్ల క్రితం ఎటువంటి జల వివాదాలు ఉన్నాయో, ఇప్పటికీ అవే సమస్యలు ఉన్నాయి. మాజీ సీఎం కేసీఆర్, అప్పటి నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్ రావు వల్ల జల వివాదాలు మరింత జఠిలంగా మారాయి. చేసిన తప్పులన్నీ చేసేసి, ఇప్పుడేమో తనకేమీ తెలియదన్నట్టు హరీశ్ మీడియా ముందుకొచ్చి డ్రామాలు ఆడుతున్నారు. పొడవు ఎక్కువ ఉన్నాను కాబట్టి, తనకన్నీ తెలుసనే భ్రమలో హరీశ్ ఉన్నారు. కానీ, పొడవున్నోడికి తెలివెక్కువ ఉండడం.. పొట్టిగున్నోడికి తెలివి కాస్త తక్కువ ఉండడం ఉండదు" అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బనకచర్లకు బీజం పడింది 2016లోనేనని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. సర్వే చేయాలంటూ 2016–18 మధ్య కాలంలో ఏపీ ప్రభుత్వం జీవోలు ఇచ్చిందని, అప్పుడే తెలంగాణ ప్రభుత్వం కోర్టులను ఎందుకు ఆశ్రయించలేదని నిలదీశారు. "సాగునీటి విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిందే కేసీఆర్, హరీశ్ రావు. వాళ్ల సహకారంతో నీటి తరలింపునకు సంబంధించి ఏపీ పదేళ్లలో రెండు జీవోలు జారీ చేసింది. దీనికితోడు, 2015 జూన్ 18, 19న కేఆర్ఎంబీ సమావేశం జరిగింది. అందులో 512 టీఎంసీలు ఏపీకి, 299 టీఎంసీలు తెలంగాణ వినియోగించుకోవడానికి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. 2020 జనవరి 9న మళ్లీ కేఆర్ఎంబీ సమావేశం జరిగింది. అందులోనూ కృష్ణా నీటిలో 66 శాతం ఏపీకి, 34 శాతం నీటిని తెలంగాణ రెండేళ్లపాటు వినియోగించుకోవడానికి అంగీకరించారు. అలాగే, 2020 అక్టోబర్ 6న అపెక్స్ కౌన్సిల్ రెండో సమావేశం జరిగింది. అప్పటి ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రావు హాజరయ్యారు. కొత్తగా.. గోదావరి బేసిన్ నుంచి కృష్ణా బేసిన్‌కు 45 టీఎంసీలను తరలించేందుకు కేసీఆర్ అంగీకరించారు. గోదావరి వరద జలాలను తరలించుకుపొమ్మని అపెక్స్ కౌన్సిల్లో కేసీఆర్ చెప్పారు. కానీ, అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మాత్రం 2023 జూలై 10న అప్పటి కేంద్ర జల్‌శక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్‌కు హరీశ్ లేఖ రాశారు. కేటీడబ్ల్యూ–2లో నీటి వినియోగాన్ని రెండు తెలుగు రాష్ట్రాలకు 50:50 రేషియోలో కేటాయించాలని కోరారు" అని వివరించారు. 2015, 2020ల్లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశాల్లో 299 టీఎంసీలకు కేసీఆర్, హరీశ్ రావు అంగీకరించారని, తర్వాత తప్పు చేశామని ఒప్పుకొని 2023లో 50 శాతం అంటే 405 టీఎంసీలు ఇవ్వాలని లేఖ రాశారని, తాను 500 టీఎంసీలు ఇవ్వాలని అడిగితే తప్పుబడుతున్న హరీశ్ రావు.. 405 టీఎంసీలు చాలని లేఖ ఎలా రాశారని రేవంత్ నిలదీశారు. ఈ వివరాలన్నిటినీ తాను నోటి మాటకు చెప్పడం లేదంటూ వాటికి సంబంధించిన ఆధారాలు, జీవోల కాపీలను మీడియాకు అందించారు. గత పదేళ్లలో కేసీఆర్ అనుమతితోనే గోదావరి, కృష్ణా నదులపై ఏపీ పలు నిర్మాణాలు చేసిందని ఆరోపించారు. "కేసీఆర్ నాలుగుసార్లు ఏపీ ముఖ్యమంత్రులను ప్రగతి భవన్‌కు పిలిపించుకుని సమావేశాలు నిర్వహించారు. ఏపీ నీటి తరలింపునకు గేట్లు తెరిచారు. వైసీపీ నాయకురాలు రోజా ఇంటికెళ్లి రాగి సంగటి తిని మరీ రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారు" అని గుర్తు చేశారు. చేసినవన్నీ చేసేసి.. ఇప్పుడేమో తమకేదీ తెలియదన్నట్టు బీఆర్ఎస్ నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. గోదావరి, కృష్ణా నదులపై తెలంగాణ, ఏపీలు ఏమైనా నిర్మాణాలు చేపట్టాలంటే మరో రాష్ట్రం అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, అదే చట్టం ప్రకారం ఇప్పుడు బనకచర్లకు సైతం తెలంగాణ అనుమతి తప్పనిసరని చెప్పారు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు వచ్చిన తర్వాత.. ఏపీ ప్రాజెక్టులపై తమకెలాంటి అభ్యంతరం లేదని పునరుద్ఘాటించారు. తెలంగాణ ప్రాజెక్టులు పూర్తయిన తర్వాతే వరద జలాలు ఎన్ని సముద్రంలో కలుస్తున్నాయో తేలతాయని, దానికి ముందే చంద్రబాబు ఎలా చెబుతారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 80 వేల కోట్లే ఖర్చయితే, లక్ష కోట్ల అవినీతి ఎలా జరిగిందని బీఆర్ఎస్ ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 1,27,827 కోట్లకు టెండర్లు పిలిచారని, అందులో రూ. 95,902 కోట్ల బిల్లుల చెల్లింపులు పూర్తి చేశారని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తి కావాలంటే మరో రూ. 50 వేల కోట్లు అవసరమని తెలిపారు. కాళేశ్వరంతో 50 వేల ఎకరాల ఆయకట్టు మాత్రమే పెరిగిందని, దేశంలోనే ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో నిలవడానికి, కాళేశ్వరానికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. పునర్విభజన చట్టం ప్రకారం.. కాళేశ్వరం నిర్మాణానికి ఏపీ ప్రభుత్వ అనుమతి తీసుకున్నారా? అని విలేకరులు ప్రశ్నించగా.. అది కొత్త ప్రాజెక్టు కాదని, పాత ప్రాజెక్టునే రీ డిజైన్ చేశారని బదులిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం అని మోదీ, అమిత్ షా అంటున్నారని, ఆ పార్టీకే చెందిన ఎంపీ ఈటల రాజేందర్ మాత్రం విభేదిస్తున్నారని అన్నారు. హైదరాబాద్ మెట్రో రెండో దశకు అనుమతి, బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరం తెలిపేందుకు తాను ఢిల్లీకి వస్తున్నానని తెలిసి, ఒకరోజు ముందే కిషన్ రెడ్డి వెళ్లి ఆయా శాఖల కేంద్ర మంత్రులను కలిశారని రేవంత్ రెడ్డి తెలిపారు. "కిషన్ రెడ్డి నోరు తెరిస్తే చెప్పేవన్నీ అబద్ధాలే. తెలంగాణ ప్రయోజనాల కోసం కలిసి వెళదామంటే ముందుకు రాని కిషన్ రెడ్డి.. కేంద్ర మంత్రిని ఏ ఉద్దేశంతో కలిశారో తెలియదు. కిషన్ రెడ్డికి కేటీఆర్ అలియాస్ ట్విటర్ టిల్లు ట్యూషన్ మాస్టర్. లైజనింగ్ ఆఫీసర్. కేటీఆర్ ఏం చెబితే.. కిషన్ రెడ్డి అదే చేస్తారు.

# యోగాతో ప్రపంచ ఐక్యత

**ఆరోగ్య భారత్ నిర్మాణంలో పౌరులంతా భాగమవ్వాలి: గవర్నర్ జిష్ణుదేవ్**
**యోగాను మతంతో ముడిపెట్టడం సరికాదు: వెంకయ్యనాయుడు**
**భారత్ ప్రపంచానికి ఇచ్చిన గొప్ప బహుమతి యోగా: కిషన్‌రెడ్డి**
**కౌంట్‌డౌన్ వేడుకలో పాల్గొన్న సాయిదుర్గాతేజ్, తేజ సజ్జ, మీనాక్షి**
**నేడే అంతర్జాతీయ యోగా దినోత్సవం**
**గచ్చిబౌలిలో 5వేల మందితో కార్యక్రమం**



**బర్కత్‌పుర, హైదరాబాద్, జూన్ 20:** ప్రపంచమంతా వసుధైక కుటుంబంలా ఐక్యం కావడానికి యోగా ఉపయోగపడుతుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. మానసిక, శారీరక, ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ యోగాను ఆచరించి భారత నవ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి శుక్రవారం కౌంట్‌డౌన్ మహోత్సవం నిర్వహించారు. కేంద్ర ఉక్కు, బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ మాట్లాడుతూ.. యోగా దినోత్సవం, జూన్ 21 భారతదేశం గర్వించదగ్గ రోజు అని చెప్పారు. యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత ప్రధాని మోదికే దక్కిందన్నారు. నేడు ప్రపంచమంతా యోగాను ఆచరిస్తుండడంతో భారతదేశం విశ్వగురువుగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. యోగా ఒక థెరపీ, మెడిసిన్, అన్ని సమస్యలకు రెమిడీ అని అన్నారు. యోగాకు జాతి, మతం లేదని, అందరి జీవన వి?ధానమని చెప్పారు. అలాంటి యోగాకు మతంతో ముడిపెట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు. సర్వధర్మాలకు సంబంధించిన ఆరోగ్య శాస్త్రం యోగా అని అన్నారు. యోగాపై అనవసరమైన రాజకీయాలు చేయడం తగదని సూచించారు. యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో జరిగే వేడుక తెలుగు ప్రజలు గర్వించాల్సిన విషయం అన్నారు. ఇక, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు. యోగానే మనకు ప్రథమ డాక్టర్ అని, యోగా సర్వరోగ నివారిణి అని తెలిపారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన అద్భుత బహుమతి యోగా అన్నారు. 200 దేశాలు యోగాను ఆచరిస్తున్నాయనే విషయం భారతీయులంతా గర్వించాల్సిన అంశమని కిషన్ రెడ్డి తెలిపారు. కాగా, ఈ కౌంట్‌డౌన్ మహోత్సవంలో కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ, ఎంపీలు ఈటల రాజేందర్, విజయేంద్రప్రసాద్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, ఎమ్మెల్సీలు ఏవీఎన్ రెడ్డి, అంజిరెడ్డి, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నరసింహరావు, సినీ నటులు సాయి దుర్గాతేజ్, తేజ సజ్జ, మీనాక్షి చౌదరి, కుష్బూ, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

**5వేల మందితో యోగా డే**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్, గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో శనివారం 'యోగా డే'ను నిర్వహిస్తున్నారు. సుమారు 5వేల మందితో నిర్వహించే ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సహా పలువురు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటారు. శనివారం ఉదయం 6.30 గంటల నుంచి 8.30గంటల వరకు రెండు గంటలపాటు సాగే వేడుకలకు ఆయుష్, ఆరోగ్య శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. వేడుకల్లో భాగంగా ఉదయం 6.30 నుంచి 7 గంటల వరకు ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా తన సందేశం ఇస్తారు. ఇక 7 గంటల నుంచి 7.45 గంటల వరకు అంతా యోగా చేస్తారు. 7.50 నుంచి 8.20 గంటల వరకు గవర్నర్, సీఎం ఇతర ప్రముఖులు ప్రసంగిస్తారు. కాగా, యోగాను రాష్ట్రంలో ప్రతీ ఇంటికి చేరువ చేసేందుకు ప్రభుత్వం గతేడాది 628 మంది యోగా గురువులను నియమించిందని, ఈ ఏడాది మరో 250మంది నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చిందని ఆయుష్ అధికారులు శుక్రవారం తెలిపారు. కొత్తగా నియామకమైన యోగా గురువులు ఇప్పటివరకు 5లక్షల మందికి యోగా నేర్పించారని పేర్కొన్నారు.

## పాక్ వైమానిక స్థావరాలపై

# ట్రంప్ కన్ను!

**ఇరాన్ అంశంలో మద్దతివ్వాలని సూచన**
**మీ సైనిక, వైమానిక స్థావరాలను వాడుకుంటాం**
**ప్రతిగా మీకు మా రక్షణ టెక్నాలజీని,**
**ఐదోతరం జెట్‌లను, అత్యాధునిక ఆయుధాలనిస్తాం**
**భారీగా ఆర్థిక సాయం కూడా చేస్తాం**
**పాకిస్థాన్‌కు అమెరికా అధ్యక్షుడి ఆఫర్**
**ఇరాన్‌కు చైనా ఆయుధాలు?**
**ఇజ్రాయెల్‌కు 14 సైనిక రవాణా విమానాల్లో**
**ఆయుధాలు సరఫరా చేసిన అమెరికా, జర్మనీ**
**భారత్‌ను కాల్పుల విరమణ కోరింది మేమే**
**పాక్ ఉప ప్రధాని ఇషాక్‌దార్ ఒప్పుకోలు**



**న్యూఢిల్లీ, జూన్ 20:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకొన్న వేళ పాకిస్థాన్ గగనతలం, వైమానిక స్థావరాలపై ట్రంప్ కన్నేశారు. ఇరాన్ విషయంలో తమకు మద్దతు ఇవ్వాలని అమెరికా అధ్యక్షుడు పాక్ ఆర్మీ చీఫ్ మునీర్‌ను కోరారు. తమకు బేషరతుగా వ్యూహాత్మక, సైనిక సహకారం అందించాలని సూచించారు. ఇరాన్ గురించి తమకంటే పాకిస్థాన్‌కే బాగా తెలుసని ట్రంప్ వ్యాఖ్యానించారు. మునీర్‌కు ట్రంప్ శ్వేతసౌధంలో విందు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ లంచ్ భేటీ షెడ్యూల్ ప్రకారం గంటసేపు జరగాల్సి ఉండగా.. ట్రంప్, మునీర్ రెండు గంటల పాటు చర్చలు జరిపారు. ఆ సమయంలోనే ట్రంప్ ఈ ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది. పాక్‌లోని సైనిక, వైమానిక స్థావరాలను వాడుకుంటామని.. ప్రతిగా అధునాతన ఆయుధాలను అందజేస్తామని ట్రంప్ ఆఫర్ ఇచ్చినట్లు శ్వేతసౌధం వర్గాలు పేర్కొన్నాయి. భారత్–పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో ట్రంప్ ఆఫర్ కలకలకం సృష్టిస్తోంది. ఇది భారత్–అమెరికా బంధాలపైనా ప్రభావం చూపే అవకాశం ఉంది. "అమెరికా ఇరాన్‌పై యుద్ధానికి దిగితే, పాకిస్థాన్ మా వైపే ఉంటుందని భావిస్తున్నాం" అని అమెరికా సీనియర్ దౌత్యాధికారి ఒకరు సీఎన్ఎన్‌తో చెప్పారు. పాకిస్థాన్‌లోని వైమానిక, సైనిక స్థావరాలు, క్షేత్రస్థాయిలో మద్దతు కోరినట్లు తెలిపారు. ప్రతిగా పాక్‌కు అత్యాధునిక ఆయుధాలను అందజేస్తామని ట్రంప్ మునీర్‌తో చెప్పినట్లు వెల్లడించారు. తమకు మద్దతిస్తే పాకిస్థాన్‌కు అమెరికా రక్షణ టెక్నాలజీని అందిస్తామని, ఐదో తరం స్టెల్త్ జెట్‌లు, అత్యాధునిక క్షిపణులను కూడా అందిస్తామని ఆఫర్ చేసినట్లు వివరించారు. అలాగే భారీ ఆర్థిక సాయం కూడా చేస్తామని చెప్పినట్లు తెలిపారు. పాకిస్థాన్ చైనాతో సైనిక సంబంధాలు పెంచుకుంటున్న తరుణంలో అమెరికా ఈ భారీ ప్యాకేజీ ఇవ్వజూపడం ప్రాధాన్యం సంతరించుకుంది. అంతేగాక రష్యా, చైనాతో దూరంగా ఉండాలన్న సందేశాన్ని ట్రంప్ పాక్ నాయకత్వానికి ఇచ్చినట్లయింది. 'మా పాత భాగస్వామి (పాక్) తిరిగి మాతో కలిసి వస్తారని కోరుకుంటున్నాం' అని శ్వేతసౌధం వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు భారత్‌తో సమస్యలపైనా మధ్యవర్తిత్వం వహిస్తానని ట్రంప్ ఆఫర్ చేసినట్లు తెలిపాయి. కాగా, ట్రంప్–మునీర్ లంచ్ భేటీ సాధారణ దౌత్యమార్గాల ద్వారా ఏర్పాటు చేయలేదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ట్రంప్ సలహాదారులు, వ్యాపారవేత్తలు, ఇతర ప్రభావవంతమైన వ్యక్తుల బృందం చేసిన అసాధారణ ప్రయత్నాల వల్లే ఈ సమావేశం జరిగినట్లు చెబుతున్నాయి.

# ట్రంప్ ఆహ్వానాన్ని కాదని వచ్చా

**భోంచేసి మాట్లాడుకుందామన్నారు**
**అయితే జగన్నాథుడి కోసం వినమ్రంగా తిరస్కరించా: మోదీ**
**అమెరికా అధ్యక్షుడి లంచ్ ఆఫర్‌ను జగన్నాథుడి కోసం వినమ్రంగా తిరస్కరించా**
**భువనేశ్వర్‌లో ప్రధాని మోదీ వెల్లడి**
**రూ.18,600 కోట్ల ప్రాజెక్టుల ప్రారంభం**



**భువనేశ్వర్, జూన్ 20:** జగన్నాథ మహాప్రభుని భూమికి రావాలనే ఉద్దేశంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానాన్ని కూడా తిరస్కరించానని ప్రధాని మోదీ వెల్లడించారు. 'రెండ్రోజుల క్రితం జి–7 సదస్సు కోసం కెనడాలో ఉన్నాను. అధ్యక్షుడు ట్రంప్ నాకు ఫోన్ చేశారు. 35 నిమిషాలు మాట్లాడుకున్నాం. ఎలాగూ కెనడా దాకా వచ్చారు కదా.. వాషింగ్టన్ మీదుగా వెళ్లండని అడిగారు. కలిసి భోజనం చేద్దాం.. మాట్లాడుకుందామని ఆహ్వానించారు. బాగా ఒత్తిడి తెచ్చారు కూడా. ఆహ్వానించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశాను. అయితే జగన్నాథుని నేలకు వెళ్లడం నాకు చాలా ముఖ్యమంటూ వినమ్రంగా తిరస్కరించాను. మహాప్రభు పట్ల మీ భక్తిప్రపత్తులే నన్ను ఇక్కడకు తీసుకొచ్చాయి' అని ప్రజలనుద్దేశించి అన్నారు. ఒడిసాలో మొదటిసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా శుక్రవారం భువనేశ్వర్‌లో జరిగిన వార్షికోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. రూ. 18,600 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. బౌధ్ జిల్లాకు తొలి రైలు సర్వీసును ప్రారంభించారు. ఒడిసా విజన్ డాక్యుమెంటును ఆవిష్కరించారు. అక్టోబరు–నవంబరుల్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో.. ఒడిసా రావడానికి ముందు ప్రధాని మోదీ శుక్రవారం సీఎం నితీశ్‌కుమార్‌తో కలిసి సివాన్‌లో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. రూ. 5,900 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు.

# రేవంత్‌రెడ్డి క్వాష్ పిటిషన్‌పై తీర్పు వాయిదా



**హైదరాబాద్, జూన్ 20:** తనపై పెట్టిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును కొట్టివేయాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. గోపన్‌పల్లిలోని భూవివాదంపై రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే ఆయన సోదరుడు కొండల్‌రెడ్డి, మరో వ్యక్తి తనను కులం పేరుతో దూషించారంటూ ఎన్. పెద్దిరాజు కేసు పెట్టారు. అది శుక్రవారం జస్టిస్ మౌషమీ భట్టాచార్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. పెద్దిరాజు తరఫు న్యాయవాది నిమ్మ నారాయణ వాదిస్తూ రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే ఆయనను దూషించారని, అందువల్ల కేసును కొట్టివేయకూడదని కోరారు. అంతకుముందు పోలీసుల తరఫున పీపీ పల్లె నాగేశ్వర్‌రావు, రేవంత్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది రఘు వాదనలు వినిపించారు. సంఘటన స్థలంలో లేని వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టలేరని, భూవివాదాలకు అట్రాసిటీ చట్టం వర్తించదని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. తీర్పును జూలై 18కి వాయిదా వేసింది.

**ఆ కేసు కొట్టివేయండి: కేటీఆర్, జగదీశ్‌రెడ్డి**

వరంగల్–నల్గొండ–ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఫేక్ వీడియోలు పెట్టారని తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ తమపై పెట్టిన కేసును కొట్టివేయాలని కేటీఆర్, జగదీశ్‌రెడ్డి హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ కేసుకు సంబంధించి హైకోర్టు, దర్యాప్తు అధికారి ఇచ్చిన నోటీసులకు ఫిర్యాదుదారు స్పందించలేదని.. ఆయనకే ఆసక్తి లేనందున కేసును కొట్టివేయాలని కోరారు. మల్లన్న తరఫు న్యాయవాది అంబేద్కర్ వాదిస్తూ.. తనకు ఇప్పుడే ఫిర్యాదుదారు నుంచి సూచన అందిందని, తమ వాదన వినాలని కోరారు. దాంతో విచారణ ఈనెల 27కు వాయిదాపడింది.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# ఆ ఐదు గ్రామాలు తిరిగి ఇవ్వాల్సిందే...

**పోలవరంతో భద్రాచలానికి శాశ్వత ముంపు....**
**రామాలయం సైతం మునిగిపోయే ప్రమాదం**
**2020 ముంపుపై సంయుక్త సర్వే నిర్వహించాలి**

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు**



**తొవ్వ ,జూన్ 21:**
రాష్ట్ర విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్లో కలిపిన గ్రామాల్లో ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 'పోలవరం తెలంగాణపై జలఖడ్గం' పేరుతో ఇవాళ హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్ క్లబ్లో తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ మీటింగ్కు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్గఢ్ సీఎంలతో ప్రధాని మోడీ సమావేశంలో ఈ అంశాన్ని చర్చించాలని కోరారు. ఈ ఐదు గ్రామాలను వెనక్కి తీసుకొచ్చేలా సీఎం రేవంత్రెడ్డి కేంద్రంపై ఒత్తిడి చేయాలని సూచించారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో కూడా ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని, లేదంటే ఏ ఒక్క ఏడాదిలో కూడా భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

**తెలంగాణ కు బ్యాక్ వాటర్ సమస్య..**
పోలవరం ప్రాజెక్టు వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిందని కవిత అన్నారు. భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం స్పిల్వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుం దన్నారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నంలో భద్రాచలం రాములవారి మాన్యం వెయ్యి ఎకరాల భూములు ఉన్నాయని తెలిపారు. వెయ్యి ఎకరాల దేవుని మాన్యం ఆంధ్రాకి పోయింది.. దేవుడేమో తెలంగాణలో ఉన్నారని చెప్పారు. అక్కడ పట్టించు కునే పరిస్థితి లేక దేవుని మాన్యం అన్యాక్రాంతం అవు తోందని, ఈ మేరకు దేవుని మాన్యాన్ని పరిరక్షించా లని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలవరం ముంపుపై సంయుక్త సర్వే నిర్వహించాలని కోరారు. అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీంకోర్టును ఆశ్రయించిందని గుర్తుచేశారు.

# 8ఏళ్ల బాలికపై లైంగిక దాడి?

**అఘాయిత్యానికి పాల్పడ్డ గుర్తుతెలియని వ్యక్తి,**
**మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలిక**
**. ఆలస్యంగా వెలుగులోకి ..వచ్చిన జడ్చర్ల ఘటన**



**తొవ్వ ,ప్రతినిధి , జూన్ 19:**
అభం శుభం తెలియని ఎనిమిదేళ్ల చిన్నారి పై అత్యాచారం చేశాడు ఓ మానవ మృగం. గుర్తుతెలియని వ్యక్తి అఘాయిత్యానికి పాల్పడ డంతో తీవ్ర అస్వస్థతకు గురైన బాలిక పాలమూరు జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. వివరాల్లోకి వెళితే.. జడ్చర్ల మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన బాలికకు అనారోగ్యం,తో వాంతులు అవుతుండడంతో ఆమె తల్లి మొన్న 108 వాహనంలో తీసుకొచ్చి జిల్లా ఆస్పత్రిలో చేర్పించింది. బాలికపై గత రెండు, మూడు రోజుల క్రితం అత్యాచారం జరిగినట్లు వైద్యులు అనుమానిస్తూ ఆస్పత్రి అవుట్ పోస్ట్ పోలీసులకు విషయం చెప్పారు. దీంతో వారు జడ్చర్ల పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా, రంగంలోకి దిగిన పోలీసులు ఘటనపై లోతుగా విచారణ చేపడుతున్నారు. తల్లిదండ్రులు పని నిమిత్తం బయటకు వెళ్లగా ఈ క్రమంలోనే ఇంట్లో ఉన్న బాలికపై గుర్తు తెలియని వ్యక్తి అత్యాచారం చేసినట్లు తెలుస్తోంది. తల్లి ఇంటికి వచ్చేసరికి బాలిక తీవ్ర జ్వరంతో ఉండడం గమనించి.. రెండ్రోజులు ఇంటి వద్దనే ఉంచుకుంది. అయినా జ్వరం తగ్గక పోవడం, వాంతులు అవుతుండడంతో బాలికను జిల్లా ఆస్పత్రికి తీసుకువచ్చింది. ఆస్పత్రి అవుట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది జడ్చర్ల పోలీసులకు సమాచారం అందించడంతో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మొత్తం ఆయనే చేశాడు

## కవితతో పాటు సొంత ఎమ్మెల్యేల ఫోన్లు ట్యాప్...



**తొవ్వ ప్రతినిధి జూన్ 21:**
'మొత్తం ఆయనే చేశారు ..' అంటూ ఇటీవల తెలంగాణలో రాజకీయ పరిణామాల కేసీఆర్ వైపే తిరుగుతునట్టుగా కనిపిస్తుంది . రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో మలుపు తిరుగుతుంది. ఈ కేసులో ట్విస్ట్ల మీద ట్విస్టు చోటుచేసుకుంటున్నాయి. ఈ కేసు విచారణలో లోతుకు పోయే కొద్ది విస్తుపోయే విషయాలు వెలుగు చూస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా జరిగిందని భావిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తాజాగా మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.ఇవాళ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో సిట్ ముందు హాజరై వాంగ్మూలం ఇచ్చిన ఆయన ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అంతా మాజీ సీఎం కేసీఆర్ కనుస న్నల్లోనే, ఆయనకు తెలిసే జరిగిందని ఆరోపించారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిందని కవిత ఫోన్ ను కేటీఆర్,సంతోష్ రావు ట్యాప్ చేయించారని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆ రిపోర్టునంతా ప్రభాకర్ రావు సీఎం కేసీఆర్ కు కేటీఆర్, సంతోష్ రావులకు ఇచ్చేవారని ఆరోపించారు.ఓటుకు నోటు కేసు నమోదు వెనుక..సొంత పార్టీ ఎమ్మెల్యేలపై కూడా ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడినట్లు ఆరోపించారు. పైలట్ రోహిత్ రెడ్డి, రేగా కాంతారావు ఫోన్లను ట్యాప్ చేశారని మూడో సారి అధికారంలోకి వచ్చేందుకు రాజకీయ, సినీ, వ్యాపార ప్రముఖులఫోన్లు ట్యాప్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ తోనే ఓటుకు నోటు కేసునమోదు చేసేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ పై విచారణ జరిపించాలని కోరారు. విచారణలో భాగంగా రోజుకో ట్విస్ట్ తెరపైకి వస్తుండ టంతో ఈ కేసులో ఎలాంటి మలుపు తీసుకోబోతున్నదనేది ఇప్పుడు ఉత్కంఠగా మారిందిఈ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్ర స్థాయిలోనే కాదు నియోజకవర్గ స్థాయికి పాకినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ అంశంలో ఎమ్మెల్యే బాల్క సుమన్ పేరు తెరపైకి రావడం హాట్ టాపిక్ గా మారింది. గత ప్రభుత్వంలో బాల్క సుమన్ చెన్నూరు ఎమ్మెల్యేగా పని చేశారు. ఆ సమయంలో తన నియోజకవర్గంలో ఆయనకు అత్యంత సన్నిహితంగా ఉన్న ఇద్దరు మైనారిటీ నేతలను తాజాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారిం చడం చర్చనీయాశంగా మారింది. నియోజకవర్గంలోని రామకృష్ణా పూర్ కు చెందిన అబ్దుల్ అజీజ్, మందమర్రికి చెందిన మొహమ్మద్ముజాహిద్ లను రెండు రోజుల క్రితం దర్యాప్తు అధికారులు విచా రించారు. మరో వైపు కేంద్రమంత్రి బండి సంజయ్ సన్నిహితులు,మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ సిబ్బంది ఫోన్లను సైతం గత ప్రభుత్వం ట్యాప్ చేసినట్లు తెలిపారు


**ప్రభాకర్రావుకు సిట్ చెక్!**
ఈ కేసులో కీలకంగా ఉన్న ఎస్ఐబీ ప్రభాకర్ రావు సిట్ దర్యాప్తునకు సహకరించడం లేదని తెలుస్తోంది. తనకున్న లీగల్ నాలెడ్జ్ తో దర్యాప్తు అధికారులనే ఎదురు ప్రశ్నలు వేస్తూ కీలక ప్రశ్నలను దాటవేస్తున్నట్లు సిట్ అధికా రులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభాకర్ రావును చెక్ పెట్టేందుకు సిట్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభాకర్ రావును పోలీస్ కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆశ్రయించబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాకర్ రావు ను అరెస్టు చేయవద్దని సుప్రీంకోర్టు నుంచి ఆదేశాలు ఉన్నాయి. దీన్ని ఆసరగా చేసుకుని ప్రభాకర్ రావు విచారణకు సహకరించడం లేదని అందువల్ల ఆయనకు కల్పించిన రిలీఫ్ ను కూడా రద్దు చేయాలని ఇవాళ సుప్రీం కోర్టును కోరే అవకాశాలు ఉన్నాయి.

# తొవ్వ స్వాగతం

RNI.TGTEL/25/A0977

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి








శనివారం 21-06-2025 www.thovva epaper.com





## పదే..పదే రేవంత్ రెడ్డి దగ్గర, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దగ్గర నా..మీద చాడీలు చెపుతుండు....!!

**తొవ్వ ,వరంగల్ ,జూన్ 20:**

నాకు అదృష్టం ఉంది కాబట్టి మంత్రి ని అయ్యాను.. ఆయనకు అదృష్టం ఉన్నప్పుడు ఆయన కూడా మంత్రి అయ్యాడు కదా .! తరచూ నేను దిగిపోవాలని మాట్లాడటం సరికాదు. నా కూతురికి అదృష్టం లేదు ఎమ్మెల్యే కాలేదు.. కడియం కూతురికి అదృష్టం ఉంది ఎంపీ అయ్యింది నా.. మంత్రి పదవి పోతదని కడియం ప్రచారం చేస్తుండు...! టిడిపి, టిఆర్ఎస్ లో చెప్పుడు మాటలతో సాగిచ్చుకున్నట్లు కాంగ్రెస్ లోనూ సాగించాలని చూస్తుండు..., కానీ ఆయన మాయలు ఇక్కడ సాగవు..అంటూ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ వరంగల్ కాంగ్రెస్ నేత కడియం ,రేవూరి , బస్వరాజు సారయ్య లపై ఫైర్ అయ్యారు . శుక్రవారం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ తమను తమా పార్టీ వారే తక్కువ చేసి చూస్తున్నారని ఆడబిడ్డ అని చూడకుండా మంత్రి పదవిని ఎలా తీసేయాలని చాడీలు చెపుతున్నారని అన్నారు ఇక దేవాలయాల విషయానికి వస్తే భద్రకాళీ ఆలయం ఎవరి సొత్తు కాదని . కొందరు తమ సొత్తు అన్నట్లు ఫీల్ అవుతున్నారు.ఇక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడడం సరికాదని .. ఆయన అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు ఆగమశాస్త్రం ప్రకారమే భద్రకాళి అమ్మవారికి బోనం సమర్పించాలని నిర్ణయం తీసుకున్నాం. అక్కడ యాటలు కోస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అమ్మవారు శాఖాహారి అని అందరికీ తెలుసు. అక్కడ ఏళ్లుగా పనిచేస్తున్న పూజార్ల అభిప్రాయం తీసుకున్నాం. బల్కంపేట దేవాలయం నుంచి బోనం తీసుకువెళ్లి భద్రకాళి అమ్మవారికి సమర్పిస్తాం.. అని తెలిపారు ఇక పార్టీలో మొదటి నుంచి కష్టపడ్డా నేతలుగా మాకు కాంగ్రెస్ పార్టీ పై గౌరవం ఉందని కొంతంది వలస నేతలు తమకు చెప్పారు స్థాయి కాదని చురకలు అంటించారు .

# నింగికెగసిన నేలతార..

## వెలిశాల లో అమరుడు "గాజర్ల" అంత్యక్రియాలు.

## పలువురు నేతలు ,ప్రజాసంఘాలు కన్నీటి వీడ్కోలు



**తొవ్వ ,భూపాలపల్లి , జూన్ 19:**
నింగికెగసిన నేలతర .. నీకు కన్నీటి వందనం అంటూ మావోయిస్టు అగ్ర నేత గాజర్ల రవి ఆలియాస్ గణేష్ కన్నీటి వీడ్కోలు పలికారు
గాజర్ల అంత్యక్రియలు శుక్రవారం ఆయన స్వగ్రామం భూపాలపల్లి జిల్లా వెలిశాలలో ముగిసాయి గణేష్ కు జోహార్లు మళ్లీ పుట్టాలి రవన్న నీకోసం ఎదురు చూస్తుంది వెలిశాల అంటూ, గ్రామస్తులువిప్లవకారులు మాజీ మావోయిస్టులు నినాదించారు అంత్యక్రియలో పాల్గొన్న విమలక్క రవన్న పై ప్రత్యేకంగా విప్లవ గీతాన్ని ఆలపించి రాష్ట్రం నలుమూలాలు నుంచి వేలాది మంది జనం తరల్లి రావడంతో వెలిశాల గ్రామం ఎర్రుపెక్కిపోయింది .. వెలిశాల గ్రామాన్ని అనుసంధానం చేసే మార్గాల్లో వాహనాల రద్దీ కొనసాగింది దాదాపు మధ్యాహ్నం ఒకటిన్నరకు మొదలైన అంతిమయాత్ర 4:30 గంటల పాటు కొనసాగింది 5 గంటల సమయంలో గ్రామంలో అంత్యక్రియలు పూర్తి చేశారు నివాళులర్పించిన వారిలో చెరుకు సుధాకర్ గద్దర్ కుమారుడు సూర్యం జనశక్తి అమర్ విమలక్క గాదెన్నయ్య భూపాల్ పల్లి ఎమ్మెల్యే క్రింద సత్యనారాయణ రావు మాజీ స్పీకర్ మధుసూదనాచార్యులతో పాటు వివిధ ప్రజాసంఘాలు మాజీ మావోయి స్నేహితులు పాల్గొన్నారు

ఉదయం 8 గంటలకు గాజర్ల రవి మృతదేహాన్ని వెలిశాల గ్రామానికి తీసుకువచ్చారు అంతకుముందు గురువారం రాత్రి రంపచోడవరం పోలీసులు గణేష్ కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చేరుకున్న ఆయన భౌతిక కాయం ర్యాలీగా ఇంటి వద్దకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా దారి పొడవున కళాబృందాలు మాజీ మావోయిస్టు నేతలు విప్లవ గీతాలు గాజుల భవనం జోహార్లు నినాదించారు ఇంటి వద్ద మధ్యాహ్నం ఒకటిన్నర వరకు సందర్శకుల కోసం ఉంచి ఆ తర్వాత ప్రజాసంఘాలు నేతల నడుమ అంతిమయాత్ర ప్రారంభమైంది. గాజర్ల రవి అంత్యక్రియల నేపథ్యంలో వెలిశాల గ్రామం మెరుపెక్కిపోయింది గణేష్ ముత్తాత గ్రామానికి తరలించిన క్రమంలో గ్రామంలో తీవ్రవృగానికి లోనైంది ఆయన అభిమానులు మావోయిస్టు సానుభూతిపరులు కవులు కళాకారులు పెద్ద సంఖ్యలో గ్రామానికి వచ్చారు అప్పటికే గాజాల కుటుంబం ఆరుగురు ఉద్యమంలో అమరులయ్యారని గ్రామంలో పలుచోట్ల గణేష్ పెక్తులను కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు గణేష్ ఆసియా సాధన కొనసాగిస్తామని నింగికేసిన అమరుడు జోహార్లంటూ పలువురు నినాదించారు

# సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికై . తోడ్పాటు అందించాలి ...

## విద్యార్థుల సమస్యలపై షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ కమిషనర్ .క్షితిజ కు కలిసి వినతి పత్రం .అందించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం.

**తొవ్వ ,ఖమ్మం ,జూన్ 21:**

సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికై . తోడ్పాటు అందించాలని విద్యార్థుల సమస్యలపై షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ కమిషనర్ .క్షితిజ కు కలిసి టి ఎస్ ఎస్ ఏ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం, వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా అయన వినతి పత్రంలోని అంశాలను వెల్లడిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనాల రిపేర్ అభివృద్ధి చేయాలని న్యూ అంబేద్కర్ భవనం ఖమ్మం జిల్లా లో ఏర్పాటు చేయాలని సమస్యలు విన్నవించారు , విద్యార్థులకు వసతి గృహాలలో వెంటనే అప్లికేషన్లు తీసుకొని అప్లోడ్ చేసి వసతి గృహాల్లో జాయిన్ చేసుకోవాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గవర్నమెంట్ గురుకుల కాలేజీలలోపాఠశాలలో సీట్లు కేటాయించి తక్షణమే విద్యార్థులకు ఉపయోగపడేలా చర్యలు



తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

# జయశంకర్ భూపాలపల్లి పెద్ద పులి సంచారం ...

## ఆవు పై దాడి చేసి చంపినా పెద్దపులి..

**తొవ్వ ,భూపాలపల్లి ,జూన్ 21:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలో మళ్లీ పెద్దపులి సంచారం కలకలం రేపింది .. ఎడ్లపల్లి లో గుర్రం రాజయ్య రైతు కు చెందిన ఆవు పై దాడి చేసి చంపినా పెద్దపులి.. గత మూడు రోజులుగా తాడిచర్ల, కొయ్యూర్, మల్లారం, పెద్దతూండ్ల అటవీప్రాంతంలో పులి సంచరించినట్టు . పులి పాదముద్రలు గుర్తించిన అటవీశాఖ అధికారులు.. అటవీ గ్రామాల్లోని ప్రజలు, రైతులు ఒంటరిగా వెళ్లవద్దని హెచ్చరిస్తున్న అటవీ శాఖ అధికారులు.. పులి కనిపిస్తే సమాచారం ఇవ్వాలని కోరిన ఫారెస్ట్ అధికారులు. ములుగు జిల్లా అటవీప్రాంతం లేదా మంచిర్యాల జిల్లా గోదావరి దాటి వచ్చిందా అనే కోణంలో ఆరా తీస్తున్న ఫారెస్ట్ అధికారులు.



